రేపు శ్రీపోచమ్మ ఆలయ వార్షిక వేడుకలు

సనత్‌నగర్: బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో కొలువుదీరిన శ్రీపోచమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలను ఈ నెల 16న ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం 9 గంటలకు మహా గణపతిపూజ, 10 గంటలకు హోమం, 11 గంటలకు అభిషేకం, 12.30 గంటలకు కుంకుమార్చన కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు.

దివ్యాంగులకు వీల్‌చైర్ల పంపిణీ



సనత్‌నగర్: దళిత చైతన్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం దివ్యాంగులకు వీల్‌చైర్లను పంపిణీ చేశారు. బేగంపేటలో జరిగిన కార్యక్రమంలో దళిత చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పిడి నవీన్‌కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నలుగురికి చక్రాల కుర్చీలను, పేదలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వింధ్య బులియన్ సంస్థ ప్రతినిధులతో పాటు దళిత చైతన్య సంఘం సభ్యులు వడ్ల రామాంజనేయులు, రవి పాల్గొన్నారు.

రాములుకు దళితరత్న అవార్డు



రాములును సత్కరిస్తున్న బేగంపేట నివాసితులు

సనత్‌నగర్: బేగంపేటకు చెందిన ఈరంగారి రాములుకు దళితరత్న అవార్డు వరించింది. మేడ్చెల్ జిల్లా కలెక్టర్‌తో పాటు మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా సోమవారం ఆయన అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా బేగంపేట డివిజన్ పాటిగడ్డకు చెందిన పలువురు నాయకులు, స్థానికులు రాములను అభినందించారు.

వరంగల్ సభను విజయవంతం చేయాలి

కంటోన్మెంట్: బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం బోయిన్‌పల్లిలోని మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ జిల్లా ఎలకతుర్తిలో నిర్వహించే టీఆర్‌ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ సభకు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు కార్యకర్తలు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జల నాగేష్, నివేదిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రైవేటు స్కూల్ టీచర్ అదృశ్యం

సనత్‌నగర్: బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రైవేటు పాఠశాల టీచర్ అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన మేరకు.. బేగంపేట పాటిగడ్డకు చెందిన సాయిప్రియ (24) స్థానికంగా ఉన్న ఓ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తుంది. ఈ నెల 12న ఉదయం స్కూల్‌కు వెళ్లిన సాయిప్రియ స్కూల్‌లో పనిచేసే ఓ యువతితో కలిసి స్కూల్ తరుపున కాన్వాసింగ్ కోసం వెళ్లింది. అయితే ఆ తరువాత సాయిప్రియ తిరిగిరాలేదు. దీంతో ఆమె తల్లిదండ్రులు కూతురితోపాటు వెళ్లిన యువతిని అడిగారు. ఓ వ్యక్తిని పరిచయం చేసిందని..బాబాయి అని చెప్పిందని తెలిపింది. తాను వెళ్లిపోయి మూడు నెలల తర్వాత పెళ్లి చేసుకుని వస్తానని ఈ విషయం ఎవరితోనూ చెప్పవద్దని కోరిందన్నారు. దీంతో యువతి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

రాంగోపాల్‌పేట్: ఫుట్‌పాత్‌పై పడివున్న ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని సెక్రటరియేట్ పోలీసులు స్వాధీనం చేసికున్నారు. పోలీసుల కథనం ప్రకారం నెక్లెస్‌రోడ్డులోని నీరా కేఫ్ ఎదురుగా గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడివుందన్న సమాచారం మేరకు పోలీసులు వెళ్లి స్వాధీనం చేసికున్నారు. మృతుడు ఫిట్స్ వచ్చి చనిపోయి ఉండవచ్చని పోలీసులు బావిస్తున్నారు. మృతదేహాన్ని గుర్తింపు నిమిత్తం గాంధీ మార్చురీలో భద్రపరిచారు.



బన్సీలాల్‌పేట్‌లో కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి..



బన్సీలాల్‌పేట్‌లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



సనత్‌నగర్‌లో కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, వివిధ పార్టీల నేతలు..

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ యావత్ దేశానికి స్ఫూర్తిప్రదాత అని పలువురు వక్తలు కొనియాడారు. నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో అవమానభారాలను ఎదుర్కొన్న అంబేడ్కర్...ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రూపొందించి భారతదేశ కీర్తికిరటంగా నిలిచారన్నారు. అంబేడ్కర్ 134వ జయంత్యోత్సవాలను సనత్‌నగర్, సికింద్రాబాద్,కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో సోమవారం వాడవాడలా నిర్వహించారు. అధికారులు, వివిధ పార్టీల నాయకులు ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగ నిర్మాణంలో అంబేడ్కర్ చేసిన కృషి ఎనలేనిదని ఈ సందర్భంగా వారు కొనియాడారు – సనత్‌నగర్



మాణికేశ్వర్‌నగర్‌లో డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి



లాలాపేటలో..



ఎఫ్‌సీఐలో..



బేగంపేటలో..



బేగంపేట-బల్కంపేట లింక్‌రోడ్డులో ఎమ్మెల్యే తలసాని..



సీతాఫల్‌మండిలోని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్..



బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి..



రాణిగంజ్ చౌరస్తాలో కార్పొరేటర్ చీర సుచిత్ర



బేగంపేటలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు సురేష్‌యాదవ్ తదితరులు..



సనత్‌నగర్ నెహ్రూ పార్కు వద్ద వెల్లాల రామ్మోహన్..



సనత్‌నగర్ బస్టాండ్ వద్ద ఏఐసీసీ సభ్యురాలు కోట నీలిమ..



తార్నాక చింతల్ బస్తీలో బీజేపీ రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి



అన్నదానం చేస్తున్న మాజీ కార్పొరేటర్ శేషకుమారి



మహబూబ్ కాలేజ్‌లో..



బోయిన్‌పల్లి మార్కెట్ వద్ద ఎమ్మెల్యే శ్రీగణేష్, మార్కెట్ కమిటీ సభ్యులు



బౌద్ధనగర్‌లో కార్పొరేటర్ కంది శైలజ



పార్సిగుట్ట ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో..



పార్సిగుట్టలో ఏసీపీ జైపాల్‌రెడ్డి



నార్త్‌లాలాగూడలో కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి



ఓయూ క్యాంపస్‌లో..



కంటోన్మెంట్ వర్క్‌షాప్ వద్ద బోర్డు సీఈవో మధుకర్ నాయక్



అంబేడ్కర్ హట్స్‌లో బోర్డు మాజీ సభ్యురాలు అనిత ప్రభాకర్



బీజేపీ నాయకులు సదా శ్రవణ్‌కుమార్ రెడ్డి.



ఉస్మానియా విశ్వవిద్యాలయంలో..

పేదల వైద్య సేవలకు సహకారం

ఎమ్మెల్యే టీ.పద్మారావు గౌడ్



సీఎం సహాయనిధి పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సికింద్రాబాద్: సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన ఐదుగురి శస్త్ర చికిత్సల నిమిత్తం సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.8.55 లక్షల నిధుల ఎల్‌ఓసీలను ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ లబ్ధిదారులకు అందించారు. సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎల్‌ఓసీలను బాధితుల కుటుంబసభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని అన్నారు.

పాలిసెట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

హిమాయత్‌నగర్: పేద విద్యార్థులను వృద్ధిలోకి తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయులందరూ ప్రయతి్నంచాలని అదే మనం అంబేడ్కర్‌కు ఇచ్చే గొప్ప నివాళి అని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు అన్నారు. డాక్టర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా తపస్ యూత్ ఫర్ సేవ సంయుక్త ఆధ్వర్యంలో నారాయణగూడలోని కేశవ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో పాలిసెట్–25కు హాజరవుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం 96 మంది విద్యార్థులకు మాక్ టెస్ట్ నిర్వహించి స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. పాలిటెక్నిక్ కోర్సుల ద్వారా జీవితంలో తొందరగా స్థిరపడవచ్చని తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ అన్నారు. తపస్ జిల్లా అధ్యక్షుడు బి.తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు అనిత, రజనీకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేష్, నేతలు కళావతి, ఉషారాణి, లక్ష్మీనారాయణ, మల్లికార్జున్, కాశీరావు, పండరి, రజని, వీర కుమార్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

శ్రీనగర్‌కాలనీ: ఎర్రగడ్డ రైతుబజార్ వివిధ కూరగాయల ధరలు ఈ విధంగా ఉన్నాయి. టమాట కిలో రూ. 15, నల్లవంకాయ 18, పొడుగు వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జిమిర్చి 40, క్యాప్సికం 40, పచ్చికాకరకాయ 35, పందిరిబీర 40, క్యాబేజీ 9, క్యారెట్ 19, దొండకాయ 23, గుండు బీన్స్ 60, గింజచిక్కుడు 55, గోకరకాయ 35, కీర 15, దోసకాయ 18, బీట్‌రూట్ 15, ఉల్లిగడ్డ 16, ఆలుగడ్డ 25, చామగడ్డ 35, మొరంగడ్డ 23, కందగడ్డ 65, క్యాలీఫ్లవర్ 18, సొరకాయ 9.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం



చిలకలగూడ: చిలకలగూడ సాయిబాబా సమేత బాలాంజనేయస్వామి ఆలయ 72వ జయంతి వార్షిక వేడుకలు మూడవ రోజైన సోమవారం భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. మేళతాళాలు, బాజాభజంత్రీలు, రుత్వికుల మంత్రోచ్ఛారణ మధ్య పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారు పుష్ప, ఫల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలంకరణలో 36 రకాల పండ్లు, పుష్పాలను వినియోగించారు.

వర్గీకరణ జీవో కాపీని సీఎంకు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం

హిమాయత్‌నగర్: ఎస్సీ వర్గీకరణ జీవోను వర్గీకరణ సబ్ కమిటీ బృందం సీఎం రేవంత్ రెడ్డికి ఇవ్వడాన్ని మాదిగ సమాజం స్వాగతిస్తుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. జీవో కాపీని మందకృష్ణ మాదిగకు ఇవ్వొద్దన్నారు. సోమవారం పిడమర్తి ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి ట్యాంక్ బండ్ అంబేడ్కర్ విగ్రహం వరకు చేపట్టిన సూటు బూటు, బ్లాషర్స్, జై భీమ్ ర్యాలీని మలక్‌పేట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే షేక్ అక్బర్ ప్రారంభించారు.

అగ్నిమాపక వారోత్సవాలు షురూ..

- ఫైర్ సేఫ్టీ పరికరాల ప్రదర్శన..
- నేటి నుంచి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు..



కార్యక్రమంలో పాల్గొన్న సనత్‌నగర్ ఫైర్ ఆఫీసర్ పూర్ణకుమార్..



ప్రదర్శనకు ఉంచిన అగ్నిమాపక పరికరాలు..

సనత్‌నగర్: అగ్నిమాపక వారోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సనత్‌నగర్ ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20 వరకు జరిగే ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు 'సంస్మరణ పరేడ్'ను నిర్వహించారు. విధి నిర్వహణలో భాగంగా ఫైర్‌ఫైటింగ్, రెస్క్యూ ఆపరేషన్స్‌లలో తమ ప్రాణాలను కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అలాగే సనత్‌నగర్ ఫైర్‌స్టేషన్‌లో ఎగ్జిబిషన్ స్టాల్‌ను సనత్‌నగర్ ఫైర్ ఆఫీసర్ పూర్ణకుమార్ ప్రారంభించారు. ఇందులో అగ్నిమాపక సిబ్బంది ఉపయోగించే పరికరాలు, వస్తువులను ఇక్కడ ప్రదర్శించారు. అలాగే ఆయా పరికరాలను ఏవిధంగా ఉపయోగించి ఫైర్ ఫైటింగ్ చేస్తారో డెమో రూపంలో వివరించారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అవగాహన కార్యక్రమాలు.

వారోత్సవాల్లో భాగంగా మంగళవారం బస్టాండ్స్, రైల్వేస్టేషన్స్, పార్కులు, మార్కెట్లు, మురికివాడ ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.

వనజీవి రామయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

హిమాయత్‌నగర్: వనజీవి రామయ్య కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్‌బండ్ మీద ఏర్పాటు చేయాలని ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సి.హెచ్.భద్ర డిమాండ్ చేశారు. కోటి మొక్కలు నాటిన రామయ్యకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రామయ్యకు భారతరత్న ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. జీవితం మొత్తం నిస్వార్థంగా ప్రకృతి పరిరక్షణ కోసం అంకితం చేసిన ధన్యజీవి రామయ్య అని కొనియాడారు. భవిష్యత్ తరాలకు రామయ్య పేరు మీద యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయన జీవిత చరిత్రను పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు అన్ని భాషలలో బోధించాలన్నారు.